# సంక్షేమం మెచ్చి పార్టీలోకి చేరికలు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు
- పార్టీ మరింత శక్తివంతమైందన్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ మహిళా కార్యకర్తలు

దుండిగల్,అక్టోబర్ 16: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల మార్గనిర్దేశనంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వేలకోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేశామని, భవిష్యత్‌లోనూ మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతవిజయం సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మల్లేశ్, అంజి, సాయికిరణ్, రాణాప్రతాప్, సురేశ్, నరేశ్, భరత్ కుమార్, శ్రవణ్, కిట్టు లతో పాటు బీఆర్ఎస్ నేతలు కస్తూరిబాల్‌రాజు, కమలాకర్, రషీద్‌బేగ్, నవాబ్, సింగారం మల్లేశ్, మూసాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రగిరినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

గాజులరామారం డివిజన్, చంద్రగిరినగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ షబ్బీర్, సయ్యద్ ఉస్మాన్, సయ్యద్ జాకీర్, సుజీత్, సయ్యద్ నూరీ, సయ్యద్ ఫార్జాద్ బీ తదితరులు స్థానిక నాయకులు ఊర్మిల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఇబ్రహీం, అబేద్, మసూద్, దుల్లప్ప, దిలీప్, వెంకటేశ్, ఇమ్రాన్, తెలంగాణసాయి, లక్ష్మన్, నగేశ్, జునైద్, మహిళానేతలు పార్వతి, మంజుల, రాధాభాయ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

**కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు..**

గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌కు చెందిన బీజేపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ సమక్షంలో, స్థానిక నేతలు సాయిబాబా, నయీం, మామ్మిల ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కిశోర్‌యాదవ్, దుర్గప్రసాద్, సాయికుమార్, కురుమూర్తి, ఫజల్, షోయబ్, వెంకటేశ్ యాదవ్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రంగారెడ్డినగర్ డివిజన్‌లో కాంగ్రెస్ మైనార్టీ నేతలు..**

కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన కుత్బుల్లాపూర్ నియోజరకవర్గం కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ సిరాజ్ తన అనుచరులు ఎండీ, గౌసుద్దీన్, జలీల్, శౌరీరాజ్‌తో పాటు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్ సమక్షంలో చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన కార్యకర్తలు,నేతలకు ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ టీ.లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, పుప్పాల భాస్కర్, అబ్దుల్ ఖదీర్, రషీద్‌బేగ్, మక్సూద్ ఆలీ, బాలునేత, తేజాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రగిరినగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్



రంగారెడ్డినగర్ డివిజన్,గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్‌కు గులాబీ కండువాకప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

## ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు



తనను కలిసిన ప్రజలు, బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,అక్టోబర్ 16: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు/బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ ప్రాంతాలల్లోని సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రాలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## మున్సిపల్ సిబ్బందికి దసరా కానుకలు పంపిణీ



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్ఎంసీ)లో పనిచేస్తున్న పలువురు మహిళాసిబ్బందికి డిప్యూటీ మేయర్ ధన్‌రాజు,9వ డివిజన్ కార్పొరేటర్ రజితరవికాంత్‌లు సోమవారం దసరాకానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంసీలోని 20 మంది మహిళా సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకుని చీరలను అందజేశారు.9వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీన్‌తో పాటు అనిల్‌శేషి తదితరులు పాల్గొన్నారు.

– దుండిగల్,అక్టోబర్16

## నేడు విద్యుత్ మరమ్మతులు..

దుండిగల్,అక్టోబర్16: బౌరంపేట్ సబ్‌స్టేషన్,11కేవీ బాలాజీ ఫీడర్ పరిధిలోని పలుప్రాంతాల్లో నెలకొన్న మరమ్మత్తు పనుల కారణంగా మంగళవారం విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ.బీ,సాయికిరన్ ఒక ప్రకటనలో తెలిపారు.11కేవీ బాలాజీ ఫీడర్ పరిధిలోని శంభీపూర్, మహేశ్వరం గ్రామాల పరిధిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు కరెంట్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు.

**కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ..**

కుత్బుల్లాపూర్, అక్టోబర్16: కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో 33/11కేవీ లైన్ మరమ్మతులో భాగంగా నేడు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 వరకు 11కేవీ దోలారీదాని ఫీడర్ పరిధిలో పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ వినాయక్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పోచమ్మ గడ్డ, సాయికృప అపార్ట్‌మెంట్, దోలాదని లైన్, కొంపల్లి శ్మశానగడ్డ, హార్లిక్స్‌స్ట్రీట్, సంగం రెడ్డి కాంప్లెక్స్, శ్రీకాంత్‌నర్సరీ, వెంకట్‌రెడ్డి భారత్ పెట్రోల్ లైన్, ఎస్ఎన్ఆర్, చంద్రారెడ్డిగార్డెన్‌లైన్, 11కేవీ ఎన్‌సీఎల్ ఫీడర్ పరిధిలో కెవీఆర్‌ఫంక్షన్‌హాల్ లైన్, విజయశాంతిఎన్‌క్లేవ్, శివారెడ్డిగోడౌన్స్ ఎన్‌సీఎల్ నార్త్, సాయిబాబా టెంపుల్‌లైన్, మన భూమి ఎంక్లేవ్, వెన్‌సాయి అపార్ట్‌మెంట్, 11కేవీ వెన్‌సాయి ఫీడర్ పరిధిలో జయభేరి, గార్డెన్ సొసైటీ, కేవీఆర్ ఏరియా ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL -MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL**
**O.S.NO. 5701 OF 2023**

**Between:**
1. Smt. Thatipamula Prasanna, W/o. Late Thatipamula Prabhakar, Aged about 48 years, Occ: Household, R/o. H.No. 07/008/A/259/P, Street No. 4, Bhagyalakshmi Colony, Quthbullapur, Medchal-Malkajgiri District, T.S.-500 055.
2. Smt. Thatipamula Sneha, D/o. Late Thatipamula Prabhakar, W/o. Vada Vamsridhar, Aged about 29 years, Occ: Household, R/o. F.No. 739, MIG 2 JSK Towers, KPHB Colony, Kukatpally, Medchal-Malkajgiri District, T.S.-500 072.
3. Sri Thatipamula Sai Teja, S/o. Late Thatipamula Prabhakar, Aged about 25 years, Occ: Pvt. Employee, R/o. H.No. 07/008/A/259/P, Street No. 4, Bhagyalakshmi Colony, Quthbullapur, Medchal-Malkajgiri District, T.S.-500 055.

...Plaintiffs

AND

1. The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana.
2. All Concerned. ...Defendants

Please take notice that the above named plaintiff herein filed above O.S. against the Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist. and all concerned to declare the plaintiff as legal heir of the suit schedule property mentioned below. If any person or persons are having any objections whatsoever may file Vakalat and W.S. The matter is posted on 01-11-2023 or else matter will be decided ex-parte.

**SCHEDULE OF PROPERTY**

All that open land bearing Plot No. 259/Part (West Side Portion) admeasuring an area of 150 Sq.yds., equivalent to 125.4 Sq.mts. (Out of 300 Sq.yds.) in Survey No. 239/4, Covered under Block No. 7, situated at Subash Nagar, Jeedimetla Village, Quthbullapur Mandal, Medchal - Malkajgiri District and bounded by: NORTH: 30' WIDE ROAD, SOUTH: NEIGHBOUR'S LAND, EAST: PLOT No. 259/PART, WEST: PLOT No. 258. Therefore all concerned hereby informed to attend before the Hon'ble Prl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT at MEDCHAL on 01-11-2023 at 10.30 am in person or through their counsel all concerned otherwise the matter will be heard and decided in your absence.

//By order of the Court//
**A.MANIKANTA,** Advocate
Flat No. 302, H.No. 17-1-388/32,
Prerna Residency, Laxminagar Colony,
Saidabad, Hyd.-500 059, **9949837788.**

## అభివృద్ధి చేశాడు..అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ తీర్మానాన్ని మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్‌కు అందజేస్తున్న బాల్‌రెడ్డినగర్ అసోసియేషన్ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్,అక్టోబర్16: అభివృద్ధి చేసి చూపిన ఎమ్మెల్యేను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కాలనీవాసులంతా సమష్టిగా ఉంటామని కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు తెలిపారు. తీర్మాన పత్రాన్ని మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కేఎం గౌరీశ్‌కు అందించి కాలనీ నుంచి సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి కూడగడుతామని ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, పార్టీ డివిజన్ కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిశోర్‌చారి, బాల్‌రెడ్డినగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇంటి వద్ద నుంచే ఓటేసేందుకు వృద్ధులకు అవకాశం




కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిబంధనలపై సూపర్‌వైజర్లకు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి సైదులు, తదితరులు

కుత్బుల్లాపూర్,అక్టోబర్16: 80 ఏండ్లు నిండిన వృద్ధులతో పాటు 40 శాతం పైగా దివ్యాంగులకు నేరుగా వారి ఇండ్లలో నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు సూచించారు. దీనిలో భాగంగా సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఆర్ఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌మాదిరిగా వృద్ధులకు, దివ్యాంగుల నుండి పూరించుకొని నేరుగా వాటి ఇంటి వద్ద నుండే ఓటు వేసే అవకాశాన్ని కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు కావాల్సిన నియమనిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆఓర్ఓ నాగమణి, ఏఆర్ఓలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా క్షేతస్థాయి సమావేశాలు

జగద్గిరిగుట్ట, అక్టోబర్16: ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ క్షేత్రస్థాయి సమావేశాలు విస్తృతంగా నిర్వహిస్తోంది. ఎమ్మెల్యే వివేకానంద్ సూచనతో సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ మఖ్దూంనగర్‌లో బూత్‌స్థాయినేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఓటర్లందరినీ పోలింగ్‌లో పాల్గొనడంతోపాటు వివేకానంద్‌కు మద్దతుగా నిలిచేలా చూస్తామన్నారు. ఆయా పోలింగ్‌బూత్‌ల సమాచారాన్ని అందరికీ తెలియజేయాలని సూచించారు. రుద్రఅశోక్, సయ్యద్‌రషీద్, వేణుయాదవ్, హజరత్‌అలీ, నేతలు పాల్గొన్నారు.

**రంగారెడ్డినగర్‌లో..**

కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ నేతృత్వంలో సోమవారం గిరినగర్‌లో బూత్‌స్థాయి సమావేశం జరిగింది. ఎన్నికల్లో ఎలా సన్నద్ధతతో మెలగాలో కార్పొరేటర్ వివరించారు. హ్యాట్రిక్ విజయంతోపాటు భారీ మెజారిటీ సాధించేలా పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మరింతగా పనిచేసి వివేకానంద్ గెలుపునకు కృషిచేస్తామని నేతలు తెలిపారు. సంక్షేమసంఘనేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు తల్లిచెంతకు..

జీడిమెట్ల, అక్టోబర్16: ఇంటినుంచి తప్పిపోయిన బాలుణ్ని పోలీసులు తల్లివద్దకు క్షేమంగా చేర్చారు. జీడిమెట్ల పోలీసుల వివరాలమేరకు.. చింతల్ శ్రీనివాసనగర్‌లో ఉదయ, క్రాంతి దంపతులు నివాసం ఉంటారు. వీరికుమారుడు పెంచుల్(4) ఆడుకునేందుకు సోమవారం ఉదయం10గంటలకు బయటకు వెళ్లిపోయాడు. బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో దంపతులు పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరాల ఆధారంగా బాలుడు భూమిరెడ్డికాలనీ కమ్యూనిటీహాల్ వద్ద ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఎస్ఐ నాయుడు, పోలీసుల బృందం బాలుడిని తల్లి ఉదయకు అప్పగించారు. వేగంగా స్పందించి గంటల వ్యవధిలోనే బాలుడి ఆచూకీ కనుగొని అప్పగించడంతో పోలీసులపై అభినందనలు వెల్లువెత్తాయి.